# దడవాయిలను

# ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 1350 మంది దడవాయిలను రాష్ట్ర ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం దడవాయిల సంఘం అధ్యక్షులు మోటే కుమార్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షల మల్లేశం కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రుద్రాక్షల మల్లేశంకు అందజేశారు. ప్రధానంగా దడవాయిలను ప్రభుత్వ ఉద్యోగులుగా (నాల్గవ తరగతి) గుర్తింపు గురించాలనీ, రాష్ట్ర మార్కెట్లలో దడవాయి /వమెన్స్ లను మార్కెట్ కార్మికులుగా గుర్తించాలని విన్నవించారు. తలసరి నెలకు రూ.35,000 లు వేతనము ఇచ్చే విధంగా చేయాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ల లో వెయ్ మెంట్స్ సుమారుగా రాష్ట్ర వ్యాప్తంగా 1350 మంది దడవాయిలు వున్నారనీ, గతంలో 2013 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు నాటి ఉద్యమ సమయంలో 14-12-2013 లో వరంగల్ లో ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ పర్యటనలో భాగంగా దడవాయిలను కలిసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రము ఏర్పడితే మిమ్ములను (దడవాయి) లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని వాగ్దానం చేశారని వినతి పత్రంలో పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పాటు జరిగి పదేండ్లు పూర్తయినా సాక్షాత్తూ ముఖ్యమంత్రి గా ఉన్న వ్యక్తి ఇచ్చిన హామీ ఇంతవరకు కూడా ప్రభుత్వం తరపున ఎటువంటి ప్రకటన చేయలేదని అన్నారు. కావున తమరి ద్వారా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మమల్ని 4 వ తరగతి ఉద్యోగులుగా గుర్తించే విధముగా చేయగలరని మనవి మమ్ములను ఉద్యోగులుగా గుర్తించడం వలన ప్రభుత్వం పై ఎలాంటి అదనపు ఆర్థిక భారం పడదని తమ వినతి పత్రంలో వివరించారు. ఇంకా మార్కెట్ కు ఎక్కువ ఆదాయం వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మార్కెట్ లో 'ఈ -నామ్ ' వ్యవస్థ వచ్చినప్పటినుండి మాకు బాధ్యత రెట్టింపు అయినదనీ, ఈ నామ్ లో స్కిల్ వర్కర్లుగా పని చేస్తున్న తాము 4 వ తరగతి ఉద్యోగులుగా గుర్తించేందుకు అర్హులమనీ, మా యందు దయ ఉంచి మరొక్కసారి దయార్ద హృదయులైన మీ ద్వారా మా మీద ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వం దృష్టికి తీసువెళ్లి మమల్ని (దడవాయి) రాష్ట్ర వ్యాప్తంగా 1350 కుటుంబాలను ప్రభుత్వ ఉద్యోగులుగా (4వ తరగతి) గుర్తించి మా కుటుంబాలను ఆదుకోవాలని కోరుకుంటున్నామని రుద్రాక్షల మల్లేశం కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు దడవాయిలు పాల్గొన్నారు

## కావ్య హాస్పిటల్స్‌లో

# ఆధునిక వైద్య సేవలు

◆కావ్య హాస్పిటల్లో అత్యాధునిక ఆర్టిఫీషియల్ ఇటెలిజేన్స్ ఇన్ డయాబెటాలజి, ఎండోక్రైనలజి సేవలు ప్రారంభించిన ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ నీరజ



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

పెరుగుతున్న సాంకేతిక రంగాన్ని అందిపుచ్చు కుంటూ... ఖమ్మం జిల్లా కేంద్రంలోని కావ్య హాస్పిటల్లో అత్యాధునిక పరికరాలతో సులభతరమైన వైద్య సేవలను క్షణాల్లో అందించేందుకు అత్యాధునిక పరికరాలతో రోగులకు వైద్యసేవలు అందిస్తూ... తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ వైద్యురాలిగా పలు ప్రశంసలు, అవార్డులు పొందిన ఏకైక మహిళా వైద్యురాలు..డాక్టర్ కావ్యాచంద్ యాలముడి అని, ఆమె వైద్యసేవలు భేష్ అంటూ.. ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ కొనియాడారు. వైద్యరంగ%శీ%లో ఎప్పటికప్పుడు అప్ డేట్ గా ఉంటూనే మెరుగైన వైద్య సేవలను అందిస్తూ.. ఎండోక్రైనాలజి విభాగంలో మంచి పేరు తెచ్చుకున్నారని వారన్నారు.. ప్రస్తుత సమాజంలో ప్రతి మనిషి తన దైనందిత జీవనంలో వత్తిడిలోనూ కాకుండా తగిన ఆరోగ్య జాగ్రత్తలు, ఆహార నియమాలు పాటిస్తే మేలని డాక్టర్ కావ్యా



చంద్ యాలముడి అన్నారు.. ఆరోగ్య పరంగా ఏమైనా సందేహాలు, మధుమేహం పట్ల జాగ్రత్తలు, వాటు ఆహార నియమాలు తదితర అంశాలపై తాను తన హాస్పిటల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమే తెలిపారు..లిఠాలుత పలు వైద్య పరికరాలను వారు ప్రారంభించారు. తొలి వైద్య పరీక్షను ఎంఎల్సి తాతా మధు స్వయంగా చేయించుకున్నారు. ఈకార్యక్రమంలో కావ్యా హాస్పటల్ చైర్మెన్ రవీందర్ యాలముడి, ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు. జర్నలిస్ట్ జానిపాషా, ప్రసూన పారుపల్లి, రోజారాణి, రాధాకృష్ణ, పిట్టల శ్రీకాంత్, బీ వెంకటేశ్వర రావ్, రబ్బానీ, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.